**1985 రక్తాక్షి సంక్రాంతి కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి రు. 116/-లు పొందిన కథ**

# రెప్పలు ఎత్తింది.

## అతని చూపులు గుచ్చుకుని ఆమె చూపులు వాలిపోయాయి.

### పెద్దలు బంధుత్వాలు తడుముకుంటున్నారు. చెణుకులు విసురుకుంటున్నారు. యిరుపక్షాలమధ్యా వున్న కొత్తదనం తగ్గించటానికి మధ్యవర్తి ప్రయత్నిస్తున్నాడు.

పెద్దలవయిపూ. వాళ్ళ ముందున్న ఫలహారాలవయిపూ. పెళ్ళికొడుకు వయిపూ. ఆ వెంట పెళ్ళికూతురి వయిపూ పిల్లలు నోళ్ళు తెరుచుకుని మార్చి మార్చి చూస్తున్నారు.

కిటికీల్లోంచి పెళ్ళికొడుకుని తొంగితొంగి చూస్తున్నారు కాపుల ఆడంగులు. అదావుడి! సందడి! జనం!

అందులో రెండు హృదయాలలో రెండు రెళ్ళు నాలుగు కనులలో చిరుకదలిక.

"అడగవలుచుకున్నవన్నీ అడిగెయ్యండి బావగారూ! మా తమ్ముని కూతురు ఏ మాత్రమూ తడువుకోకుండా చెప్పేస్తుంది-"

"అలాగటండీ: ఏమ్మా: నీ పేరేంటి?"

"లలితండి!"

"ఎందాకా చదివావూ ?"

"తర్డ్ ఫారం "

చిన్న చిన్న ప్రశ్నలు. ఓ పాట. కాస్సేపు నడక.

మూర్తికి అయిష్టంగావుంది.

ఛ: ఏంటనుకుంటుంది? పశుపుని చూసినట్టు లక్షణాలు చూస్తున్నారనా?

లలిత అడిగినవన్నీ చేస్తోంది.

నచ్చుతానా? యిదయినా ఆఖరి పెళ్ళిచూపులవుతుందా?

"అమ్మాయిని లోపలకు తీసుకెళ్ళండమ్మా?"

పెద్దలు లేచారు.

పిల్లలు వాళ్ళకన్నా ముందే వీధిలోకి పరుగెత్తారు!

పాలికాపు ఎడ్లను పూన్చాడు. పిల్లలు బండిలోకి ఎక్కేస్తున్నారు. ఓ పెద్దాయన వాళ్ళని గదమాయిస్తున్నాడు. ఏడుపులు :

"వెళ్ళొస్తామండి!"

"మీ ఉత్తరం కోసం నేనూ. మా తమ్ముడూ వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తుంటాం."

"మీ అక్కయ్యతో మాట్లాడి ఉత్తరం వేస్తామండీ బావగారూ!"

"మా చెల్లెల్దేముందండి? అంతా మీ కడుపులోనే వుంది.."

"ఉంటామండి నమస్కారం. పదరా. పద! ముందా బండి ఎక్కు."

"పదండి- జలదర్శనం చేయించి పద్దాం!"

చీకటిలోంచి వెలుతురులోకి .... ఆకలిలోంచి అన్నంలోకి....రెండు కళ్ళు వెలుగుతూ....వెలుగుతూ....రెండు కళ్ళు.

ఆ నాలుగు కళ్ళ కోరికలూ తీరినట్టే తీరాయి. మధ్యలో ఎవరిదో బుర్ర జారబడిపోయింది.

కదలిపోతున్న బండి ! తాటాకు చిల్లుల్లోంచి.... రోడ్డు కుదుపుల్లోంచి .... నడిచిపోయే కళ్ళు. కిటికీలోంచి ఆగిపోయిన కళ్ళు.

## 2

మీ అమ్మాయి మా వాడికి నచ్చింది. మచ్చి మంచీ చెడ్డా మాట్లాడుకోవచ్చు.

## 3

"బావగారూ ! నే చిన్నవాణ్ణి. యిలాంటి కార్యాలలో ఏనాడూ తలదూర్చనివాణ్ణి. అబ్బాయి అర్థంతంటారా.మీరు చెపుతున్న దానికి మించే యివ్వొచ్చు. అయితే నా శక్తి గురించి కూడా తమరు చిత్తగించాలి."

"మీరూ మీరూ ఎక్కిన కొమ్మలు దిగమంటే కార్యమెలా సానుకూలపడుతుందయ్యా. పెద్దవాడిని. తుని తగవు చేసేస్తున్నాను: మా తమ్ముడు ఆరూ అంటున్నాడు. వారు ఎనిమిదీ అంటున్నారు: ఏడు శుభమైన అంకెకాదు:కాబట్టి ఆఏడులో **ఆరు కట్నంగానూ ఒకటి ఆడుబిడ్డలకీ అత్తగారికీ లాంఛనాలుగానూ కానిద్దాం!** యిహ పోతే."


"అన్నగారూ. అన్నగారూ. అన్నీ కలిసి ఆరుకి సిద్ధపడటమే పెద్దపరుగునాకు."

"ఆగవయ్యా. నువ్వు యివ్వనంటావా. చెప్పు నేను. నేనిస్తా ఆ పిల్ల వరాయిదా. నాకు వేలువిడిచిన పింతల్లికి కాసా మనవరాలు. యిహపోతే పట్టుపంచలూ వెండి చెంబూ. పట్టు పంచెలు మా తమ్ముడు కొంటాడు! వెండి చెంబు బావగారు చేయించుకుంటారు."


"మీరు సెలవిచ్చేది పద్ధతిగా లేనట్టుంది

### వి వి న మూర్తి

సామాన్యమైన చదువు. ఉద్యోగంతో మొదలించి. ముగ్గురు పిల్లలు కవిత. లత. రంజితలతో సాగుతూన్న జీవితం. "76లో ఉగాది కథలపోటీలో "రాళ్ళ ముక్క"కు మూడవ బహుమతి నిచ్చినన్ను పాఠకలోకానికి తొలిసారిగా పరిచయం చేసినది "ఆంధ్ర జ్యోతి." నచ్చిన రచయితలనేకమంది ఉన్నా శ్రీ కాళీపట్నం రామారావుగారి సాహిత్యమూ వారి సాంగత్యమూ నాకు మార్గదర్శకం అయినాయి.



ఇప్పుడు బహుమతి నిస్తూన్న యీ కథలో కొన్ని వాక్యాలను- నన్ను సహించి భరించే రామంకు కృతజ్ఞతతో అంకితమిస్తూ—



బావగారూ."

"ఏది పద్ధతిగా వుందా మాటకొస్తే? పెద్దవాణ్ణి ఓ మాట అన్నా తప్పులేదు గనక అనేస్తున్నాను. శక్తికొద్దీ ఎవరి బిడ్డకు వారు పెట్టుకోడం ఒకప్పటి పద్ధతి! శక్తికొద్దీ ఒకరినొకరు లొంగదీయటం ఇప్పటి పద్ధతి. ఇహ పోతే...."

"పెద్దవారు! మీ మాటే కానివ్వండి."

"అదీ మాట! అబ్బాయి—తమ్ముడూ! కార్యంపట్ల పట్టూ విడుపూ ఉండాల్రా!

"సరే కానివ్వండి."

"ఓ చిన్న తభావతు వుందండి బావగారూ!"

"యింకేమీ! తేల్చేదాం! పట్టండి!"

"మా మూర్తి పెళ్ళికి తొందర వద్దంటున్నాడండి."

"అదేంటదేంటీ?"

"అడ్డడ్డా! వాడికి యిష్టం లేకుండా మెడలు వంచుతామని భావించకండి. యీ కాలం కుర్రాడు కదండి! ఒక్క ఏడాది గడువు అడుగుతున్నాడు."

"ఏమంటావు తమ్ముడూ!"

"పెద్దలు ఎలా చేస్తే అలాగా...."

"పోన్లెస్తూ.. ఏడాదంటే ఎంత?. కన్నుమూసి తెరిస్తే అయిపోతుంది. యిహపోతే తాంబూలాలు పుచ్చుకుంటే.. యిబ్బంది వుండదు.. ఏమంటారు బావగారూ?"

"శుభం!"

## 4

ప్రియమయిన లలితకు,

యీ ఉత్తరం నీకు ఆశ్చర్యంగా వుంటుంది. ఆనందం కలిగిస్తుంది. నీ చుట్టూ మూర్ఖమానవుల చూపులు నిన్ను పట్టిపట్టి చూస్తుంటాయి. ఆ చూపుల్లో అసూయనీగుండె దడదడలాడుతూఉంటుంది. నీ నెన్నుదుట చిరుస్వేదం చేరి ఉంటుంది.

కానీ రాయక తప్పదు.





# స్వరలహరి

అసలు గ్రంథములకు సిసలైన పెరుమాళ్ళ
సేవజేసి వెతల జెందనేల
గడువజేయ ముప్పు గైడుల దయచాలు
పావ మామ గాగి ససమ మదస॥

* * *

పెళ్ళి చూపులట్టివే పరీక్షలు గూడ
అంతశ్రమకు ఫలము ఇంతలోన
తేలిపోవునన్న దిగులు. గుండెలదడ
తత్తరమ్ము హెచ్చు. దద్దదనిద.

* * *

కవికి కానవైన కన్నీటి కెరటాల
వెన్నెలేల కానిపించు మనకు
చొక్క—జేయ మనల సుడిగుండమై రొటీన్
మారి సారి హరి మరి సరి మరి॥

* * *

కర్మమేమొగాని ధర్మాసుపత్రిలో
జబ్బుకంటె ముందు డబ్బువదులు-
లంచమీయకున్న మంచమే దొరుకదు
పావ మా మరీరి పావ్వ మరిరి.

* * *

పసిడి వన్నె తరుగు వన్నుల బసవుకు
భ్రాంతి గూర్చు నిజము బాధలవలె.
కష్టపడియు తిండి కరవైన వారిదే
అసలు సిసలు బాధ—రిసరిసరిగ.

* * *

స్ట్రైకు చేయ తప్పె సరికాని మానవుల్
పశువులట్టులైన బ్రతుకరాని
వేతనమ్ములిచ్చి నీతుల బోధింప
ముప్పు తప్పు బెట్టు? దిస్సమపస.

* * *

కొత్తకుండ వగులగొట్టును కోడలు
పాతకుండ అత్తచేత వగులు
క్రిందివారి తప్పులే పరాకుగ చెల్లు
మీది వారు చేయ- నీదపామ.

* * *

కొడుకమాయకుండు కోడలు వానికే
పందు పెట్టెనో అని కుందునామె.
వేర్లుపడిన వెన్క- వెళ్ళులే మా పిల్ల
కాపురమున కనును-దాపపమగ.

## కీర్తిశేషులు
## పంతుల శ్రీరామశాస్త్రి

యీ ఏడాది గడువు నా అభిప్రాయాలకూ ఆలోచనలకూ అనుగుణంగా నిన్ను మలుచుకోటానికి వినియోగించుకుంటాను.

ధైర్యంగా జవాబురాయి.

హాయిగా తీయగా రాయి.

నీ ఉత్తరం కోసం ఆత్రంగా ఎదురు చూస్తా పవలూ రేయి!

## 5

మామగారికి—!

లలితకు నే రాసిన ఉత్తరాన్ని మీరు చదువుతారనీ చదవగలరనీ నాకు జవాబిస్తారనీ ఊహించలేకపోయాను! మనుషులు ఎంతకు తగినవాళ్ళైనా ఉంటారు.

కాబోయే భార్యా భర్తలం.

తప్పు పనేం చేయటంలేదు. మంచీ చెడ్డా నాకూ తెలుసు!

యిక మీ అనుమతి!

అవసరమని నేను అనుకోటం లేదు.

మా నాన్నతో యీ విషయం చెప్పమన్నాను. చెప్పాడనుకొన్నాను.

యికనయినా నా ఉత్తరం లలితకు యివ్వండి!

జవాబు రాయమనండి!

## 6

"పెళ్ళవకుండానే యితగాడికి ఇంత గర్రాగా ఉంటే నాబిడ్డనేం చూస్తాడూ అన్నదే నా బాధ అన్నయ్యగారూ...."

"............"

"పోనీ .... కన్నతండ్రి మీదయినా గౌరవం ఉండి చచ్చిందా అంటే....అదీ కనపట్టంలేదు:...."

"పోన్లెస్తూ ఈ కాలపు కుర్రాళ్ళ తీరీయే అంత!...."

"యీ రోజు ఉత్తరాలుట! రేపొద్దుట సినిమాలంటాడు. పంపుతాం! ఎల్లుండి గదిలోకి పంపమంటాడు."

"చచ్చు! మరీ అన్యాయంగా ఆలోచించకోయ్!"

"మీరు హెడ్‌మాస్టారు. చదువుకున్నారు! మీకున్న ధైర్యం నాకు ఎక్కణ్ణుంచి వస్తుంది. వెధవ తద్దినం! యిచ్చేది యిచ్చుకుంటూ పోయినట్టు యిదేంటండీ.."

"పోనీ పిల్లనడగలేకపోయావూ?"

"లబోడి శంఖం! దానికేం తెలుస్తుందీ"

"ఎందుకు తెలవదోయ్' సినిమాలు చూస్తోంది. నవలలు చదువుతోంది."

"సినిమాలు.. నవల్లు! యివీ పిల్లలకు జ్ఞానం యిచ్చేవి!"

"ఏమాట కామాటే తుంచేస్తే నే చెప్పేదేముంటుందీ?"

"........"

"వాళ్ళది కొత్త తరం. కొత్త ఆలోచన్లు. మనకన్న ఆడవాళ్ళ కష్టసుఖాలను వాళ్ళే పట్టించుకుంటారు! పట్టపగలు భార్యతో మాట్లాడానికే జంకేవాళ్ళం మనం పగలూ రాత్రి తలుపులు బిడాయించేసుకునే వాళ్ళు వాళ్ళ పిల్లలను ముద్దుకయినా ఎత్తుకునే వాళ్ళం కాదు మనం! ఉచ్చా దొడ్డ ఎత్తుతున్నారు. వాళ్ళు-"

"ఏంటో చివరికి ఏం తేలుస్తారుమీరు?

వచ్చిన నష్టమేం లేదు! ఆ పిల్లకి దాని ఉత్తరం అందేలా చూడు! రాస్తుందా రాస్తుంది...."

"దాని మొహం రాస్తుంది! ఏం చైమంటావు నాన్నా. అంటుంది!"

## 7

నువ్వు రాసిన ఉత్తరం అందింది చిన్ని



ఉత్తరం. నాలుగే నాలుగు లైన్లు బాధనిపించింది. నా ఆశయాలను అర్థం చేసుకోనందుకు కోపం అన్పించింది.

మనిషన్నాక స్వంత వ్యక్తిత్వంఉండాలి.

తల్లికి. తండ్రికి భయపడకూడదు.

ఇది నీ జీవితం.

నీ భర్తే నీకు ముఖ్యం—నీవు సుఖపడాలన్నా. కష్టపడాలన్నా భర్తే. అంతా భర్తే.

## 8

ఏం రాయాలో తెలీటం లేదంటావు. ఇదో సాకు.

మీ బాబు వద్దనుంటాడు బుద్ధిలేనిమనిషి. సహజంగా వికసించవలసిన కుసుమాలకు ఇనుప పంజరాలు కట్టిస్తున్నాడు. అతని మీద అసహ్యం పెరుగుతోంది. ఇంత సుకుమారహృదయమూ అనుపమాన సౌందర్యమూగల నా లలిత అతని కడుపున

పుట్టడం నా దురదృష్టం! ఏ కష్టాన్నయినా సహించక తప్పదుగదా.

ధైర్యం తెచ్చుకో! సుఖంగా రాయి.

నీ జీవితాన్ని దిద్దుకోవలసింది నీవు.

నీ ఆనందానికి ఆకారాన్ని యిచ్చుకోవలసింది నీవు!

"ప్రేమ" అనే రెండక్షరాలకూ మనం కొత్త నిర్వచనం చెప్పాలి.

## 9

"ఏడిచి ఏం లాభం? ఊరుకో! ఊరుకో!"

"................"

"మనసు మంచిదేలాగుంది! కాస్తంత తిక్క!"

".... ...."

"మాటకారి మనిషయితే అతగాడిని దోవలోకి తేవటం ఓ లెక్కలో పని కాదమ్మాయీ"

"ఏంటో మాస్టారూ! నాకు వణుకొస్తోంది. ఏం రాయాలో తెలీటం లేదు."

"అవునండీ! గుంటపాపను పట్టుకుని ఆ కుర్రాడి ధాష్టీకమేంటి?"

"కూర మాడుతున్నట్టుంది రత్నం!"

"ఎందుకు మాడదూ! తిన్నగా చెప్పటం రాకపోతే...."

"చూడమ్మా లలితా, మీ నాన్న వొట్టి భయస్థుడు. యీ విషయం నువ్వే సెటిల్ చేసుకుంటే బావుంటుంది."

"వెళ్ళొస్తాను మాస్టారూ...."

.... .... .... .... ....

"చూడు రత్నం! నువ్వంటున్నట్టు ఖాయమైన సంబంధాన్ని వదిలేసుకోమనే సలహాయిస్తాం! వదిలేసుకుంటాడు! ఊరుకీ వాడకీ ఈ ఉత్తరాలు నడిచినట్టు తెలుసు! ఎవడయినా మరోడు వస్తాడా? తెలీక వచ్చినా, తెలిసాక ఊరుకుంటాడా? పల్లెటూరి బ్రతుకులో రహస్యాలుండవుగదా!"


"ఏంటోనండీ! ఆ పిల్ల తలరాత! ఏ తప్పూ చెయ్యకుండానే అనుభవించాల్సొస్తోంది."

"అంతే మరి! పెళ్ళయిపోయిందనుకోదాం. సర్దుకుపోదాం. అసలా మూడు ముళ్ళూ పడ్డాక మగాడి మాట చెల్లనిస్తుందా ఆడది. నీలాగ!"

"సరేలెండి సంబడం గొడ్డులా అరవడమే గాని, కాగల కార్యాలన్నీ మగాడే కానిస్తాడు!"

## 10

"జ్ఞానమంటే ఏంటో రాయమంటావు. రాస్తా. నీకు అర్థమవుతుందా? అది




పుట్టుకతో రావాలి. వయసుతో పెరగాలి. జ్ఞానం వున్నవాళ్ళు మంచి మంచి పన్లు చేస్తారు. గొప్పగొప్ప ఆలోచన్లు చేస్తారు. అయినా ప్రేమ గూర్చి మాట్లాడుకోవాల్సిన ఉత్తరాల్లో యింత గంభీర విషయాలెందుకు?

నీ బాబుకి ఏపాటి జ్ఞానముందో మొదటే అర్థమయిపోయింది. నీకు జ్ఞానం ఎక్కడనుంచి వస్తుందీ. మంచి మంచి విషయాలు రాయటానికి..? నీ ఉత్తరాలు చూస్తుంటే, నువ్వు రాస్తున్నావా. నీ బాబు రాయిస్తున్నాడా అని అనుమానం వస్తోంది.

కాబోయే భర్తకు యీ మాత్రం తృప్తి కలిగించలేని మనిషివి పెళ్ళయ్యాక ఏం సుఖపెట్టగలవు ?"

## 11

పదకొండు ఉత్తరాలు నడిచాయి.

## 12

"ఫరవాలేదు.

నువ్వు మీ బాబంత పశువ్వికాదు! అందుకే చెప్పింది చెవిన బెట్టావు. అక్షరాలు గుండ్రమయాయి. చదువుతున్న పుస్తకాల లిస్టు పెరుగుతోంది. పల్లెటూరి కంపు వదుల్చుకుంటున్నావు. యిదంతా జరిగిందనడానికి చిహ్నం—

యిప్పుడే అందిన నీ లేఖ! అందులో నువ్వడిగిన ప్రశ్న.

ఆ ప్రశ్న నీ గుండెల్లో పుట్టివుంటుంది.

ఎపుడు? మన చూపులు మొదటిసారిగా కల్సినప్పుడు.

అది నెమ్మది నెమ్మదిగా పెద్దదయింది, నా శిక్షణలో.

"నీ ఉత్తరంద్వారా నాముందు నిలిచింది- "ప్రేమంటే ఏమిటి ?"

లలితా! నా లలితా! ఓ లలితా!!

ప్రేమంటే-

ఒకరినొకరు సహించటానికి కావాల్సిన సహనం.

ఒకరినొకరు గుర్తించటానికి కావల్సిన మేధస్సు.

ఒకరినొకరు గౌరవించటానికి కావల్సిన సహృదయం.

ఒకరి కోసం ఒకరు కార్చగల కన్నీరు.

యింతికన్నా వివరంగా కావాలంటే—

కళ్ళు చెప్పగలవు.

కంటున్న కలలు చెప్పగలవు.

అనుభవించగల మనసులు చెప్పగలవు.

## 13

మరో మూడుత్తరాలు అయ్యాయి.

## 14

వ్యక్తిత్వం అంటే ఏమిటి ?

నీ వరస బావులేదు లలితా.

అందమయినది ఆడది. అది అందంగా ఆలోచించాలి. అది ఆనందం కలిగించాలి.

ప్రేమ- వ్యక్తిత్వంగల వాళ్ళకు నప్పదన్న పుస్తకం ట్రాష్ !

అలాంటి పుస్తకాల గురించి అంత సీరియస్‌గా ఆలోచించకూడదు !

"మీ బాబు" అని రాయడం బాగోలేదంటావు!

### శబ్ద చర్చ

శిష్యుడు : గురూ! ఈమధ్య మన వాళ్ళు 'ఒత్తు'లు సరిగా పలకడం లేదు. రాయడంలేదు. 'ఆలంభనం' అనాలా? 'ఆలంబనం' అనాలా ?



గురువు: శిష్యా! ఆలంభనం అంటే 'పశు బలి' అని అర్థం. ఆలంబనం అంటే 'ఆధారం' అని అర్థం. తెలుసుకొని పలకాలి—వ్రాయాలి.

శిష్యుడు: చిత్తం గురుదేవా!

నువ్వు బాగోలేదండం నాకు బాగోలేదు!

మనమూ- మన కుటుంబం తప్ప మిగిలిన దేనిమీదా నీ మనసు ఉండరాదు. యీ మధ్య నీ పిచ్చికూతలు మీ బాబు కూయిస్తున్నాడనుకుంటాను! వాడు-నీ అందమయిన భవిష్యత్తు మీద పేడ పులుముతున్నాడు:

కంటే- కనివుండవచ్చు:

అంత మాత్రాన ఆడదాన్ని గౌరవించకుండా ఆమె ఉత్రాలు చదువుతాడా? బూజు పట్టిన పాత భావాలు నీ మీద రుద్దుతాడా? నిన్ను సహజంగా ఎదగకుండా అడ్డేస్తాడా: అందులోనూ- నాకే అడ్డొస్తాడా?

యిప్పుడో నిజం చెబుతున్నా విను!

ప్రేమ అన్నది ఎవరిలోనయినా రుజువు కావాలంటే-సర్వస్వాన్నీ అర్పణ చేసుకోగలగాలి.

ఆడది అన్నిటినీ మరచి మగవాడిలో లీనం కావాలి. గుర్తుంచుకో. యీ సారి నీ ఉత్తరం అందంగా ఉండితీరాలి.




## 15

మామగారికి, చాలాకాలమయింది మీకు రాసి.

రెండు వారాలుగా లలిత ఉత్తరం రాయలేదు.

ఏం జరిగిందో సులువుగా నేను గ్రహించగలను.

నా కాబోయే భార్యను నిర్బంధించే హక్కు- కన్నవాళ్ళయినా మీకు లేదు.

దానిమనసు నాకు తెలుసు. అది నా స్వంతం.

కన్నంతమాత్రాన ఆడది మీఆస్తికాదు.

వారంరోజులలో దాని ఉత్తరం అందకపోతే నేను మనిషిని కాను. యీ సంబంధం కాన్సిల్ చేసెయ్యగలను.

## 16

లలిత మొహం కందగడ్డలా వుంది.

నారాయణ పడకకుర్చీలోనే వున్నా ముళ్ళమీద వున్నట్టున్నాడు.

"చెప్పిందెందుకు అర్థం కాదమ్మా నీకు!"

"అవునే! అతగాడికి వెయ్యిమీద జీతం! యిల్లూ భూమీ వున్నాయంటున్నారు."

"ఉన్నాయో! లేవో: అది వేరేవిషయం! యిప్పడీ ఉత్తరాల గొడవ ఊరూ వాడా చెప్పకుంటున్నారు. లబోడిశంఖం దానికేం తెలుస్తుందీ- అంటే ఆ మాస్టారొహడు, రాయనీ రాయనీ అన్నాడు. అయిందయింది. ముళ్ళమీద బట్టపడింది చిరక్కుండా లాక్కోవాలి"

"ఏ మచ్చలూ లేని పిల్లలకే పెళ్ళిళ్ళయి చావటం లేదు."

"నువ్వు మరీనూ దాంతప్పేముందే? మనవే కరాకండీగా వొద్దూ రాయొద్దూ- అనగలిగామా? ఆ మచ్చ ఏదో మన తెలివి తక్కువ వల్లే వచ్చింది."

కాసేపు తల్లి తండ్రీ మాట్లాడ లేదు.

గుమ్మం మీద కూచుని తల మోకాళ్ళ మధ్య పెట్టుకుని లలిత కాలిగోళ్ళుతీస్తోంది. ఆ అరిష్టపు భంగిమ గూర్చి ఏదో అందామనుకున్న తల్లి ఊరుకొంది.

ఉత్తరం అంది నాలుగోరోజు.

అందిన వెంటనే లలితను పిలిచి ఉత్తరం రాయమన్నాడు నారాయణ.

గంట గంటకీ తల్లి గుర్తుచేస్తూనే వుంది.

అవుననదు. కాదనదు లలిత.

తండ్రి ఏరోజు కారోజు పెళ్ళాన్ని ఆరా తీస్తూనే ఉన్నాడు.

అంతకు ముందు కనుపించని అదో విధమయిన గంభీరత్వానికి కూతురిని తండ్రి తెలియకుండా గౌరవిస్తున్నాడు.

సూచావాచా చెప్పకొచ్చాడు!

ఆఖరికి యిప్పటికి యిద్దరూ కలిసి నిగ్గదీసారు!

లలిత కళ్ళముందు ఆమె చదివిన పుస్తకాలు కదుల్తున్నాయి!

మూర్తి ఉత్తరాలలోని అహంభావం. అథార్టీ - గుండెల్లో జొరబడిన ముళ్ళపంది తన ముళ్ళనీ విప్పుతున్న అనుభూతి కలిగిస్తున్నాయి.

జీర్ణంకాని పదార్థంతో బిగబట్టిన కడుపులా వుంది ఆమె హృదయం!

పల్లెటూరి తనం. చదువులేమి. ఆలోచనా రాహిత్యం నిండిన గతం ఆమెకు భవిష్యత్తు పట్ల భయం కలిగిస్తోంది!

మంచి చెడ్డలు చూడాల్సిన తలిదండ్రుల

# తెలుగువారిలో 1984 ప్రముఖ వ్యక్తి?

గత సంవత్సరం-అంటే 1984లో 'తెలుగు వారిలో ప్రముఖ వ్యక్తి ఎవరు!' అనే శీర్షికకు మా పాఠకులు 8-3-1985 లోగా తమ నామినేషన్లను పోస్టుకార్డు మీద కాని ఇన్లాండ్ కవర్ మీద కాని రాసి పంపితే 1985 తెలుగు ఉగాది సంచికలో ఫలితాలను పత్రికాముఖంగా ప్రకటిస్తాము.

ఇంతవరకు నిర్వహించిన పోటీలో శ్రీ నీలం సంజీవరెడ్డి. శ్రీశ్రీ. శ్రీ జె.వి సోమయాజులు. శ్రీ పి వి. నరసింహారావు. శ్రీ యండమూరి వీరేంద్రనాథ్. జనరల్ కె. వి. కృష్ణారావు. శ్రీ ఎన్ టి. రామారావు ప్రముఖ వ్యక్తులుగా యెన్నికయ్యారు.

అయితే శ్రీ ఎన్. టి. రామారావు రెండుసార్లు యీ గౌరవం పొందారు. కనక యీ సారి ఆయన పేరును మినహా మిగిలిన తెలుగు ప్రముఖుల పేర్లు వ్రాయవలసినదిగా కోరుతున్నాము

కళా. సాహిత్య. సాంస్కృతిక. రాజకీయ రంగాలలో 1984 తెలుగు ప్రముఖ వ్యక్తిగా మీకు తోచినవారి పేరును వ్రాసి పంపండి. ఎప్పటివలెనే వుత్సాహంతో ఈ పోటీలో పాల్గొని మా ప్రయత్నాన్ని జయప్రదం చేయవలసినదని కోరుతున్నాము.

చిరునామా :

తెలుగువారిలో ప్రముఖ వ్యక్తి,
C/O ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,
బాక్సు నెం. 712.
విజయవాడ-520 010.

—ఎడిటర్

నిస్సహాయత ఆమె గొంతుకకి ఉరిపోస్తున్నట్టుంది.

చదివిన పుస్తకాలూ. మూర్తి ఉత్తరాలూ కలిగించిన ఆలోచనలతో నిండిన వర్తమానం. భవిష్యత్తు గూర్చి భయపడాల్సినదేంలేదు. ఆడది అస్వతంత్రంగా ఉండక్కర్లేదు-అనిపింపజేస్తున్నదిది.

"ఊఁ అనవు! ఆఁ అనవు యిదేం చోద్యమే తల్లీ చెట్టంత మనిషి: స్వయానా కన్న తండ్రి పనిమాలా వచ్చి అడుగుతూంటే...."

లలిత తల్లి మాటలు వినిపించుకోకుండా పోయి గదిలో తలుపులు మూసుకుంది.

వెనకాలే వెళ్ళబోతున్న పెళ్ళాన్ని కేకేశాడు నారాయణ.

"అదే రాస్తుంది ఊరుకో!"

"రాస్తుంది-రాస్తుంది: ఎవరికీలేని బాబా దీనికే వున్నాడు మమ్మల్నీ మా బాబునీ యింతకన్నా ఏడిపించారు మీరు: ఆడ మంద పౌరుషాలకు పోతే పని జరుగుతుందా? వెధవేషమూ యిదీనూ."

పెళ్ళాం వెళ్ళిన వయిపే చూస్తూ అనుకున్నాడు నారాయణ.

ఆ కాలంలో పెళ్ళయ్యాక మొదలయేవి యిప్పుడు పెళ్ళవకుండానే. మొదలు రాబోలు. ఏ కాలంలోనైనా అల్లని ముండ తనంబును-

* * *

సంబంధం కాన్సిల్ చేసెయ్యరా తమ్ముడూ అందామనుకున్నాడు బద్రిరాజు మాస్టారు. కాని తనెవడు? ఓ వేళ ఏ సంబంధమూ రాకపోతే? వచ్చినా...ఈ కథ తెలిసి దాని కాపురం నిలబడకపోతే?

"నా వల్లే జరిగిందంతా తమ్ముడూ—"

"ఎవరివల్లయితేనేం యిప్పుడు ఏడుస్తున్నది అదీ నేనూ."

గుండుదెబ్బలా తగిలాయి నారాయణ మాటలు.

ఆకాశంలోకి చూసాడు బద్రిరాజు.

కర్మసాక్షి : చివరి ఎరుపులు చిత్రంగా వున్నాయి. చల్లని గాలి ఆ రాళ్ళమీద కూర్చున్న యిద్దర్నీ తాకుతోంది.

దేవాలయ శిఖరం నిబ్బరంగా ఎత్తుగా కనిపిస్తోంది బద్రిరాజుకి.

ఆ కుర్రాడి కొత్త ఆలోచనలవల్ల ఆ పిల్ల సుఖపడే అవకాశమూవుంది. అప్పుడప్పుడు కనిపించే మొరటుతనంవల్ల కష్టపడటానికీ అవకాశముంది. మా చేతుల్తో దాని జీవితపు సుఖం లేకుండా చేసాం. ఈ లాటరీకి నువ్వే నిర్ణేతవు ప్రభూ! అనుకూల నిర్ణయం చెయ్యి.

చేతులెత్తి నమస్కారం చేసాడు బద్రిరాజు.

"క్షమించండి అన్నగారూ! మీరేం చేసారు? ఆవేశంలో ఎవరినో కర్తలనుకుంటాం."


"లేదు తమ్ముడూ! నీ మాటల గూర్చి కాదురా నా బాధ. దాని సుఖం కోసమే భగవంతుణ్ణి వేడుకుంటున్నాను."

"సుఖపడుతుందోలేదో తెలీకేయిస్తున్నామందరూ: సుఖపడదని తెలిసీ యిస్తున్నాను నేను:"

"ఆ కుర్రాడికి మనం నచ్చకపోతే. అది మన కర్మ. అది మాత్రం తప్పకుండా ఆ కుర్రాడి దగ్గర సుఖపడుతుంది. పద. నేనూ వచ్చి లలితకు నచ్చచెపుతాను.. ఉత్తరం రాస్తుంది."

యిద్దరూ యింటి మొహం పట్టారు.

లోపం ఆ కుర్రాడిలో వున్నదో. ఈ తరం కుర్రకారు ఆలోచనల్లో ఉందో అర్థం కాలేదు బద్రిరాజుకు.




ఇంటివద్ద నారాయణ చివర చెల్లెలు సుందరి ఎదురొచ్చింది.

"నువ్వెప్పుడొచ్చావే?"

"పరామర్శలు తరవాతరా నాయనా- లలిత ఎంత బాదినా తలుపులు తీయటం లేదురా- లోపల ఏవో కాల్తున్నాయిరా."

వసుగెత్తారు కంగారు గోల:

అమ్మా! లలితా! లలితా!

పిడికిళ్ళ మీద తలుపుల మీద చప్పుళ్ళు.

ఒక్కసారిగా తలుపులు తెరుచుకున్నాయి.

బయటకు వస్తూన్న లలిత—

అప్పుడే పాసెట్టిన పత్రంలా ఉంది.

కొలిమిలో కాల్చబడి వస్తురూపంధరించబోతున్న లోహంలా వుంది.

గన్నాళ్లయప్ప ముసుగివి వదిలించుకొని తొలి స్నానంచేసిన శిల్పంలా వుంది.

"—ఏం చేస్తున్నావే తల్లీ లోపల" గొల్లుమంది తల్లి.

"ఉత్తరం రాస్తున్నా—"

తల్లి మొహం విప్పారింది.

తండ్రి మొహంలో ఏ భావం కదల్లేదు బద్రిరాజులో చిరుహాసం!

"ఏం ఉత్తరమే?" అంది మేనత్త.

"నాన్నా ఈ ఉత్తరం మీరుచదవండి"

"వద్దమ్మా : అతన్ని కష్టపెట్టకుండా రాసే వుంటావు. నాకా నమ్మకం వుంది. పోస్టుచేస్తా" వణుకుతూన్న చేతుల్తో అందుకున్నాడు నారాయణ.

"ఇప్పటికే అతగాడు పళువూ పళువూ అంటున్నాడు నీ ఉత్తరం చదివారని! వద్దులే తల్లీ" అంది తల్లి.

"నాన్నగారూ! మీరీ ఉత్తరం చదవాలి! అందరికీ వినిపించాలి: ఇందులో రహస్యాలేం లేవు"

నారాయణచేతి ఉత్తరం బద్రిరాజు అందుకున్నాడు.

మూర్తీ!

నీ ఉత్తరాలన్నీ యిప్పటిదాకాచదివాను.

నేరాసిన జవాబులన్నీ నెమరు వేసుకున్నాను.

అవన్నీ కొత్త రంగు పులుముకున్న పాత అహంకారానికి గుర్తులు.

నావన్నీ నీచేత కొత్త రంగు వేయబడిన మా పాత దానిసత్వానికీ, నిస్సహాయతకూ ప్రతిరూపాలు.

అందుకే వాటిని తనివితీరా కాల్చేశాను.

పెళ్ళంటావా?

అవదేమోనని.అది అవదనే బ్రతుకుకి పరమార్థమనుకునే-మా వాళ్ళందరి భయం!

అయి-మొగుడు పోయినవాళ్ళేంచేస్తున్నారు?

అయి-మొగుడు వదిలేసిన వాళ్ళేమవుతున్నారు?

అంతకన్న ఘోరంకాదు- నాస్థితి.

తిండంటావా?

చచ్చిన మొగుడి ఆస్తి వాళ్ళకు రావొచ్చు. వదిలేసిన మొగుడి నించి కోర్టులు పరిహారం యిప్పించవచ్చు.మెచ్చపడ్డ నాకు పెళ్ళవకపోతే-? అంట్లు తోముకు బతకవచ్చు. బట్లుకుట్టుకు బతకవచ్చు.

పనిచెయ్యడానికి సిద్ధపడ్డవాళ్ళకి పని లభించకపోదు.

లోపలి భయాలు కళ్ళముందుకు తెచ్చుకుంటే ప్రపంచం కనిపించదు.

కంటిముందుభయాలు తొలగించుకుంటే ప్రపంచమంతా స్వంతమవుతుంది.

సెలవ్! శాశ్వతంగా.

నీకు భార్య అయ్యే ప్రమాదం నుంచి వెంట్రుక వాసిలో తప్పించుకున్న అదృష్టవంతురాలు —లలిత "

మాస్టారిగొంతు ఆగిపోగానే లలితఅంది

"మీరు పోస్టు చెయ్యగలిగితే చెయ్యండి నాన్నగారూ! లేకపోతే నేనే చేస్తాను."